# అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతాం

## -జహీరాబాద్ సిఐ ఆర్ రవి

**జహీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రౌడీయిజం, గంజాయి, మత్తు పదార్థాల సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని జహీరాబాద్ సిఐ ఆర్ రవి హెచ్చరించారు. శనివారం సిఐ రవి విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. సివిల్ తగాదాల్లో పోలీసుల జోక్యం ఉండదన్నారు. రౌడీయిజం, మాఫియా ముఠాల్ని ఆగడాలను సహించేంది లేదన్నారు. నేరస్తులతో పోలీసులు కఠినంగా ఉంటామని, ప్రజలతో ఫ్రెండ్లీగా ఉంటామన్నారు. సమస్యలను ప్రజలు ఏక్షణంలో అయినా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. వాహన చోదకులు తమ వాహనాలకు సంబంధించిన ప్రతాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బెల్లెట్ వాహనాలకు హై సౌండ్ కల్గిన సౌలెన్సరులు అమర్చుకోకూడదని, అలా చేస్తే బండిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీల్లో అనుమానాస్పదంగా తిరిగాడుతుంటూ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# ఎర్రవల్లిలో యువకుడి ఆత్మహత్య

**మర్కుక్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):** ఇంట్లో ఎవరూ లేని సమయంలో యువకుడు చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యుల వివరాల మేరకు ఎర్రవల్లి గ్రామానికి చెందిన చేవెళ్ళ నరేష్(20) అదే గ్రామానికి చెందిన కల్పన అనే అమ్మాయిని ప్రేమించాడు. కాగా అమ్మాయి తల్లిదండ్రులు పలుమార్లు నరేష్‌ను బెదిరించి కొట్టారని దీంతో మనస్థాపానికి గురైన తమ కుమారుడు నరేష్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. మా కుమారుడు నరేష్ మృతికి కల్పన తండ్రి ఓజాలు, వారి కుమారుడు కరుణాకర్‌లు కారణమని వారిపై చర్యలు తీసుకోవాలని మర్కుక్ ఎస్ఐ శంకర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా నరేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



స్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జోగిపేట, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** అందోలు శివారులో 150 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, హాస్టల్ నిర్మాణం నిమిత్తం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారంనాడు స్థల పరిశీలన చేశారు. నియోజవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండేవిధంగా ఇక్కడ ప్రతిష్ఠాత్మకంగా ఆసుపత్రి నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో మంత్రి దామోదర్ స్థలాన్ని పరిశీలించారు. ఇప్పటికే అక్కడ చదును చేసే కార్యక్రమం కొనసాగుతుంది. వీటి ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని తొందరగా అందచేయాలని రెవెన్యూ అధికారులను మంత్రి దామోదర్ ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో ఉన్న సమస్యలను కళాశాల సిబ్బందితో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాటిటెక్నిక్ కళాశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం, వర్క్‌షాప్ షెడ్డు నిర్మాణం చేయనున్నట్లు మంత్రి దామోదర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి ఆర్డీవో పాండు, మున్సిపల్ కమీషనర్ తిరుపతి, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, హరిక్రిష్ణాగౌడ్, చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ ప్రదీప్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల ప్రవీన్‌కుమార్‌లతోపాటు అధికారులు ఉన్నారు.

# ప్రతి పల్లెను ప్రగతికి తార్కాణంగా తిర్చిదిద్దుదాం

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో పదవులు అత్యంత భాద్యతతో కూడుకున్నవని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తే ప్రజల ఆశీర్వాదం పొందవచ్చని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిదిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులను శాలువా, మెమోంటుతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో 5 సంవత్సరాల పాటు గ్రామాల అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తలెఇపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో 5,6 నెలల పాటు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని, అప్పటివరకు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి భాద్యతతో పనిచేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో ప్రతి పల్లెను ప్రగతికి ప్రతీకగా తిర్చిదిద్దుదామని తెలిపారు. పల్లె ప్రగతి, కార్యక్రమం ద్వారా జనాభా సంఖ్యకు అనుగుణంగా ప్రతి నెల నిధులు విడుదల చేస్తూ మౌళిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం తిసుకున్న చర్యల మూలంగా జాతీయ స్థాయి అవార్డులు సైతం తెలంగాణ పల్లెలు అందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు దేవానందం, సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, ప్రవీణ, విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీలు సుప్రజా వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# త్వరలో ప్రభుత్వ భూముల సర్వే

## -మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేట పట్టణంలోని ప్రభుత్వ భూములపై త్వరలోనే సర్వే నిర్వహించనున్నట్లు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తిరుమలాపూర్ శివారులోని సర్వే నెంబర్ 1లో ఉన్న ప్రభుత్వ భూములను ఆయన మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. తిరుమలాపూర్ శివారులో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు గత నాలుగు రోజుల క్రితం ఆర్డీవో, డీపీవోలు ఇద్దరు కలిసి ప్రభుత్వ స్థలాలను పరిశీలించడం జరిగిందన్నారు. సర్వే నెంబర్ 1ను మూడు నాలుగు రోజుల్లో మరోసారి సర్వే చేసి బౌండరీలు గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఎవరైనా అక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాంతంలో వెలసిన వెంచర్లకు డీటీసీపీ అప్రూవల్ లేదా అని సంబంధిత తహశీల్దార్ కార్యాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రేసీబాయి, ఆర్ఐ శరణప్ప తదితరులు ఉన్నారు.

# 6న సిద్దిపేటలో కార్యకర్తల సమావేశం

## -హాజరుకానున్న మైనంపల్లి హన్మంతరావు



మైనంపల్లిని కలిసిన సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈనెల 6న నియోజకవర్గ స్థాయి పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) తెలిపారు. శనివారం హైదారాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును మర్యాద పూర్వకంగా అయన స్వగృహంలో కలిసిన అనంతరం అయన విలేకరులతో మాట్లాడారు. 6న నిర్వహించే నియోజకవర్గ పార్టీ శ్రేణుల సమావేశానికి మైనంపల్లి హన్మంతరావు హాజరవుతారని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేస్తామన్నారు. అసెంబ్లీలో ఎన్నికల్లో బిఆర్ఎస్ పట్టిన గతే పార్లమెంటు ఎన్నికల్లో పడుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేసి తీరుతారని తెలిపారు. 6న నిర్వహించే సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అయన పిలుపునిచ్చారు. కార ్యక్రమంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, డీసీసీ ఓబీసీసెల్ అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, గయాజుద్దీన్, అయూబ్, సోహెల్, సాహిల్, ప్రవీణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని విద్యుత్ టవర్ ఎక్కి హల్ చల్ చేసిన యువకుడు

**కొల్చారం, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది యువకుడు మరో మారు విద్యుత్ టవర్ ఎక్కి హల్ చల్ చేశాడు. ఈ సంఘటన శనివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని పోలీస్ స్టేషన్ ముందు చోటుచేసుకుంది. మండలంలోని పోతిరెడ్డిపల్లి గిరిజన తండాకు చెందిన దేవిసింగ్ గత రెండు నెలలుగా తన భార్య కాపురానికి రావడం లేదని పోలీస్ స్టేషన్‌లో రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోలీసులు సమస్యను పరిష్కరించకపోవడంతో మరో మారు విద్యుత్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశాడు. దేవిసింగ్ గత నవంబర్ నెలలో సైతం టవర్ ఎక్కి ఆత్మహత్య యత్నం చేశాడు.



విద్యుత్ టవర్ ఎక్కిన దేవిసింగ్

# వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ

## -జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** జిల్లాలో వేసవిలో త్రాగునీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ రూపొందించి ప్రణాళికబద్ధంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం ముగులు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ హైదరాబాద్ నుండి పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో గ్రామ పంచాయితీల అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా, జెడ్పీ సీఈవో శైలేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీన సర్పంచుల పదవీ కాలం ముగిసినందున జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఈ నెల 2వ తేదీ నుండి ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి గ్రామ పంచాయితీకి మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, గ్రామ పంచాయితీ కార్యదర్శులను సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేసే విధంగా ప్రత్యేక అధికారులకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ రూపొందించి ప్రణాళికబద్ధంగా అమలు చేసే విధంగా గ్రామీణ నీటి సరఫరా అధికారుల సమన్వయంతో చర్యల ఉతీసుకోవడం జరుగుతుందని, ప్రతి కుటుంబానికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయితీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణ, డంపింగ్ యార్డుల నిర్వహణ, వైకుంఠధామాల అభివృద్ధిపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామ పంచాఇయతీలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# పాఠశాలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి



మల్చల్మ పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

**జహీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మల్చల్మ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేక అధికారిణి, సంగారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వసంత కుమారి శనివారం సందర్శించారు. పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థుల ప్రగతిని తనఖీ చేశారరు. 10 విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల నిర్వహణ, ప్రాజెక్టు పనులు, విద్యార్థుల ఎబిసి వర్గీకరణ, ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకోవడం లాంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ జహీరాబాద్ అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్, హీరాలాల్, చవాన్, అబ్దుల్ జలీల్, అబ్దుల్ సమీ, మల్చల్మా గ్రామ ప్రత్యేక అధికారిణి ప్రవీణ, పంచాయితీ కార్యదర్శి శివకుమార్, పాఠశాల సిబ్బంది నాజీమా, సుల్తానా, పుష్పలత, అర్చన, సుజాత్ అలీ, ఎన్ శ్రీనివాస్, ఉమాదేవి, ఎ శ్రీనివాస్, పిఈటి సత్యనారాయణ, సమినా జుబిన్, పి మోహన్, సంజీవ్, నర్సింహారెడ్డి, లలిత, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిధుల మంజూరుపై హర్షం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండల పరిధి జంగరాయి గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు నిధులను మంజూరు చేసినట్లు ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు రూ.30లక్షల రుపాయల నిధులను మంజూరు చేసినట్లు ఆమె వివరించారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే స్టేషన్‌లో ఆధునీకరణ పనుల పరిశీలన



జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలిస్తున్న రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్

**జహీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** పట్టణంలోని రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న ఆధునీకరణ పనులను శనివారం రైల్వే బోర్డు సభ్యులు షేఖ్ ఫరీద్ పరిశీలించారు. కొనసాగుతున్న ఆధునీకరణ పనుల వివరాలను స్టేషన్ మేనేజర్ మాధవ కృష్ణను అడగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా షేఖ్ ఫరీద్ మాట్లాడుతూ ఎంపి బిబి పాటిల్ ఆదేశాల మేరకు ఆధునీకరణ పనులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని బాధ్యులకు సూచించామన్నారు.

# నేటి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ పరిధిలోని శక్తి కేంద్ర ప్రముఖులు, బీజేపీ మండల అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకుల సమావేశం ఈ నెల 4వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు మనోహరాబాద్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని బీజేపీ మెదక్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ కోవూరు సంగమేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి పాల్వాయి హరీష్‌బాబు, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు హాజరు కానున్నారని వివరించారు. కావున తప్పకుండా అందరు హాజరు కావాలని కోరారు.

# బాధితులకు న్యాయం జరగాలంటే కేసుల్లో నిందితులకు శిక్షలు పడాలి

## -కేసులలో నిందితులకు శిక్షలు పడేలా కోర్టు కానిస్టేబుళ్లు కీలక పాత్ర వహించాలి : సీపీ అనురాధ

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేసులలో నిందితులకు శిక్షలు పడేలా కోర్టు కానిస్టేబుళ్లు కీలక పాత్ర వహించాలని..బాధితులకు న్యాయం జరగాలంటే కేసుల్లో నిందితులకు శిక్షలు పడాలని సీపీ డా॥అనురాధ అన్నారు. సీపీ కార్యాలయంలో కోర్టు డ్యూటీ విధులు నిర్వహించే సిబ్బందికి శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అమె పాల్గొని మాట్లాడారు. నాన్ బేలబుల్ వారెంట్స్ ఎగ్జిక్యూటివ్ చేయాలన్నారు. క్రమ శిక్షణతో పారదర్శకంగా విధులు నిర్వహించి పోలీసు వ్యవస్థపై నమ్మకం పెంచాలన్నారు. ప్రతి ఒక్క కోర్టు కానిస్టేబుల్ కోర్టు క్యాలెండర్ తయారు చేసుకోవాలన్నారు. నిందితులకు శిక్షలు పడేలా సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. సాక్షులను షెడ్యూల్ ప్రకారం కోర్టులో హాజరు పరచాలన్నారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసులలో సంబంధిత సాక్షులను కోర్టులో సాక్ష్యం చెప్పేలా మోటివేట్ చేయాలన్నారు. నేరస్థులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడుతాయన్నారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంచడం మనందరి బాధ్యత అన్నారు. 60 రోజుల్లో కోర్టులో ఛార్జిషిట్ దాఖలు చేయాలన్నారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం కోర్టు విధుల్లో ప్రతిభ కనబరిచిన రామరాజు, విఠల్,సంజీవ్, శ్రీనివాస్, సూరజ్, వెంకట్ కానిస్టేబుళ్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో పోలీసు అధికారులు మల్లారెడ్డి, గురుస్వామి,అపూర్వ, శ్రీకాంత్, కానిస్టేబుల్ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ డా॥అనురాధ

# ప్రభుత్వ భూములను తప్పకుండా పరిరక్షిస్తాం



ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్‌చారి

**శివ్వంపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శివ్వంపేట మండలంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములపై నిఘా వేసి ఉంచామని, అక్రమంగా ఆ భూముల్లోకి ఎవరైనా ప్రవేశిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని శివ్వంపేట తహశీల్దార్ శ్రీనివాస్‌చారి ఘాటుగా హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామ పంచాయితీ శివారులో గల ప్రభుత్వ భూములను ప్రత్యక్షంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న ప్రభుత్వ భూములను ట్రెంచ్ పనులను పర్యవేక్షించారు. పట్టాలు కలిగిన రైతులకు ఎలాంటి అన్యాయం చేయబోమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఏ గ్రామంలోనైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని ప్రయత్నిస్తే రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తీవ్రంగా ఉంటాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందని తహశీల్దార్ శ్రీనివాస్‌చారి సూచించారు. అదేవిధంగా గుండ్లపల్లి శివారులోని సర్వే నెంబర్ 2 వ 19 సర్వే నెంబర్ శివ్వంపేట జెర్నలిస్టులకు ఎకరా 8 గుంటల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల భూములకు ఆటంకాలు సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. మూడు నాలుగు రోజుల్లో జర్నలిస్టులకు వారి ప్లాట్లకు హద్దులు కేటాయిస్తామన్నారు. అన్ని గ్రామాలను పర్యటిస్తూ భూ సమస్యలు లేకుండా అందరి సహకారం తీసుకొని పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశానుసారం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏ గ్రామంలో కూడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కిషన్, సీనియర్ జర్నలిస్టు ఇసాగారి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

## -రాత్రికి వెళ్లాడు-తెల్లారి శవమయ్యాడు
## -బొమ్మారెడ్డి గూడెంలో విషాదం

**చౌటకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాత్రికి దోస్తులతో కలిసి మద్యం తాగాడు. తెల్లారేసరికి శవం కానవచ్చింది. ఇందుకు సంబంధించి జోగిపేట సిఐ నాగరాజు కథనం ప్రకారం...మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాకు చెందిన మూడ్ ప్రవీణ్ (27) అదే తండాకు చెందిన తన ఇద్దరు స్నేహితులతో కలిసి శుక్రవారం రాత్రికి స్థానిక బెల్టు దుకాణంలో మధనంయ కొనుగోలు చేసి తాగారన్నారు. స్నేహితులతో కలిసి మద్యం సేవించి ప్రవీన్ శనివారం ఉదయం తనకు చెందిన వ్యవసాయ క్షేత్రం వద్ద శవమై పడిఉన్నాడన్నారు. యువకుడు మృతి చెందడంతో తండాలో విషయా చాయలు అలుముకున్నాయి. ప్రవీణ్‌ను ఉద్దేశపూర్వకంగా హత్య చేశారంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు పూనుకున్నారు. దోషులకు వెంటనే గుర్తించే వరకు మృతదేహాన్ని తరలించనివ్వమని కుటుంబ సభ్యులు భీష్మించు కూర్చున్నారు. సంఘటన స్థలానికి సిఐ నాగరాజు, పుల్కల్ ఎస్ పాటిల్ క్రాంతికుమార్‌లు చేరుకుని పోస్టుమార్టం నిర్వహిస్తేను హత్యకు గల కారణాలు వెలుగులోకి వస్తాయని, అందుకు కుటుంబ సభ్యులు అడ్డుకోవద్దని సూచించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సహకరించారు. ఈ మేరకు కేసును నమోదు చేశామని, సమగ్ర దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షిస్తామని సిఐ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మృతుడు ప్రవీణ్‌కు ఇద్దరు భార్యలు మాధురి, సంధ్యలు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్ కోరారు.



పరిస్థితిని సమీక్షిస్తున్న పోలీసులు

## వికాస తరంగణి క్యాలెండర్ ఆవిష్కరణ



వికాస తరంగణి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
వికాస తరంగణి 2024 సంవత్సరం క్యాలెండర్‌ను జహీరాబాద్ వికాస తరంగణి ఆధ్వర్యంలో బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు) శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వికాస తరంగణి ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు పట్లోళ్ల దత్తాత్రేయరడ్డి, కార్యదర్శులు పి వెంకట్‌రెడ్డి, జి హేమశ్రీ, యువ కార్యదర్శి చిటుకుల శ్రీవాణి, ప్రజ్ఞ ఉప కార్యదర్శి గంజి మంజులత, ఉప సంస్కర్ వికాస్ కార్యదర్శి పి గోపాల్, సదానందరెడ్డి, వైష్ణవి సరళ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి పాఠశాలలో బెస్ట్ ఆఫ్ వెస్ట్



శ్రీసత్యసాయి పాఠశాలలో బెస్ట్ ఆఫ్ వెస్ట్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ అంజయ్య

**సదాశివపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
పట్టణంలోని శ్రీ సత్యసాయి ఉన్నత పాఠశాలలో శనివారం బెస్ట్ ఆఫ్ వెస్ట్ అంశాన్ని తీసుకుని పాఠశాలలో విద్యార్థులు అనేక రకాలైన వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన వస్తువలును ఎంఈఓడి అంజయ్య ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులు తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం భవిష్యత్తుకు పునాది వేసినట్లుగా ఉంటుందని ఎంఈఓ డి అంజయ్య పేర్కొన్నారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాలన రామకృష్ణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




స్వయం పరిపాలన దినోత్సం దృశ్యం

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:**
పెద్దశంకరంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కగా తమ తమ విధులను నిర్వర్తించారని కొనియాడారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎం. బీరప్ప, డీఈవోగా భాగ్యశ్రీ, కలెక్టర్‌గా ఎస్‌కె. అమన్, డీప్యూటీ ఈవోగా పి. కుమార్‌లు వ్యవహరించారు.

### రాష్ట్ర సోషల్ టాలెంట్ టెస్ట్‌కు శభాష్‌పల్లి విద్యార్థి ఎంపిక

**శివ్వంపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా సోషల్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో శివ్వంపేట మండలం శభాష్‌పల్లి గ్రామ శివారులో గల సత్యం విద్యామందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థి సోహన్ దీప్‌సింగ్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. శివ్వంపేట మండలానికి మంచి గుర్తింపు తీసుకొచ్చిన సత్యం విద్యామందిర్ పాఠశాల యాజమాన్యాన్ని పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా సత్యం విద్యామందిర్ విద్యార్థి సోహన్ దీప్‌సింగ్‌ను కరస్పాండెంట్ పుట్ట మహేందర్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించింది. రాష్ట్ర స్థాయిలో ఈ నెల 10వ తేదీన జరిగే టాలెంట్ టెస్ట్‌లో ఈ విద్యార్థి పాల్గొనడం జరుగుతుంది.

## శివ్వంపేట ప్రత్యేక అధికారికి ఘన సన్మానం



స్పెషల్ ఆఫీసర్‌ను సన్మానిస్తున్న వారాగా గణేష్, షేక్ అలీ తదితరులు

**శివ్వంపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:**
సర్పంచుల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారుల పాలన విధించిన నేపథ్యంలో మండల కేంద్రమైన శివ్వంపేటకు ప్రత్యేక అధికారిగా నియమితులైన స్థానికంగా ప్రస్తుతం పనిచేస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్‌చారిని స్థానిక మాజీ సర్పంచి స్రవంతి నవీన్‌గుప్త ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, షేక్ అలీ, ఇసారపు రాజుగౌడ్, వర్రె మల్లేష్ యాదవ్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఘనంగా సన్మానించారు. శివ్వంపేట మండల కేంద్రానికి విశేష సేవలు అందించాలని ప్రత్యేక అధికారిగా నియమితులైన శ్రీనివాస్ చారికి వారాల గణేష్, షేక్ అలీ తదితరులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మంచి అధికారిని శివ్వంపేట మండల కేంద్రానికి ప్రత్యేక అధికారిగా నియమించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం శివ్వంపేట గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు వంజరి శ్యాంసుందర్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌చారి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### అల్లాదుర్గంలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం



అల్లాదుర్గం జడ్పీహెచ్ఎస్‌లో స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఒక రోజు పాఠాలను బోధించారు. కలెక్టర్‌గా నాగరాజు, డిఈఓగా బాలరాజు, ఎంఈఓగా శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులుగా ధనుంజయ, ఉపాధ్యాయులుగా, పీఈటిలుగా అశోక్, సత్యనారాయణ, నరేందర్‌గౌడ్, స్వామి, హనుమయ్య, ప్రవీన్ కుమార్‌లు బాధ్యతలు నిర్వహించారు.

# గొర్రెల పంపిణీ పథకం వెంటనే అమలు చేయాలి

**-యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్**

**గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గొర్రెల పంపిణీ పథకాన్ని అమలు చేయాలని అఖిల భారత యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, గజ్వేల్ మండల అధ్యక్షుడు ఎక్కలదేవి కనకరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గొల్లకురుమలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి కుటుంబానికి గొర్రెలను పంపిణీ చేశారని, సంవత్సరం నుండి డిడిలు కట్టిన గొల్లకురుమలకు 3వ విడత గొర్రెలు పంపిణీ కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా 3వ విడత గొర్రెలను పంపిణీ చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా గొర్రెల యూనిట్ల కోసం సుమారు రూ.50 కోట్ల డిడిలు తీయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల పథకాన్ని అమలుచేసి గొర్రెలు పంపిణీ చేయని యెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో గొర్రెలతో ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని అన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘం జిల్లా నాయకులు కామల్ల భూమయ్య, యాదవ సంఘం మండల యూత్ అధ్యక్షుడు మల్లెమైన లింగంయాదవ్, ములుగు మండల అధ్యక్షుడు నూనె వెంకటేష్, బాబుయాదవ్, ప్రవీణ్, వెంకట్, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌యాదవ్

# క్వారీపై టాస్క్‌ఫోర్స్ అధికారుల చర్యలు

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామంలో నిర్వహిస్తున్న క్వారీలలో సంతోష్ సౌండ్ అడ్ గ్రానైట్ సప్లయర్స్ సంస్థ క్వారీని శనివారం అధికారులు సీజ్ చేశారు. లక్డాం క్రషర్ల భాగోతంపై ఫిర్యాదుల మేరకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ టాస్క్‌ఫోర్స్ కమిటీని వేసి విచారణ చేపట్టారు. కమిటి ఏర్పడిన రెండు రోజుల్లోనే సంతోష్ సౌండ్ అండ్ గ్రానైట్ సప్లయర్ సంస్థ క్వారీని అధికారులు సీజ్ చేశారు, ఈ సంస్థ యజమాన్యం మైనింగ్ నిబంధనలను నామమాత్రం కూడ పాటించలేదని, కాలుష్య నియంత్రణ శాఖ నిబంధనలను ఉల్లంఘించారని క్వారీని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ లక్డారం గ్రామ పరిధిలోని 37 క్రషర్ల యజమాన్యాలు మైనింగ్ నిబంధనలను పాటించడం లేదన్నారు. టాస్క్‌ఫోర్స్ కమిటి నివేదిక ఆధారంగా నిబంధనలను ఉల్లంఘించిన యజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటామని, హెచ్చరించారు. యజమాన్యాలు మైనింగ్ నిబందనలకు కచ్చితంగా పాటించాలన్నారు. ఆయన వెంట మైనింగ్ ఏడి మధు కుమార్, కాలుష్య నియంత్రణ శాఖ ఈఈ గీత, ఏఈ శ్రవణ్, తహసిల్దార్ భాస్కర్, సీఐ ప్రవీణ్ రెడ్డి, ఆర్ఐ కాజా పాల్గొన్నారు.



పటాన్‌చెరులో క్వారీని పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

## ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగాలకు రాజబాట గేట్



మాట్లాడుతున్న ఇంజనీరింగ్ అకాడమీ అధ్యాపకుడు ఎం.ఎం. త్రినాథ్

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్) అనేది ప్రతిష్టాత్మక సంస్థలలో పోస్ట్ గ్ర్యాడ్యుయేట్ కోర్సులను చదవడానికి మార్గం మాత్రమే కాదు, ఇది ప్రభుత్వ రంగ సంస్థలు(పీఎస్‌యూ) పరిశోధనా కేంద్రాలు, ఇతర సాంకేతిక విభాగాలలో విస్తృత శ్రేణి ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తుందని హైదరబాద్‌లోని ఎస్(ఏసీఈ) ఇంజనీరింగ్ అకాడమీ అధ్యాపకుడు ఎం.ఎం. త్రినాథ్ అన్నారు. గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయంలోని, కెరిర్ గైడెన్స్ కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఉపాధి అవకాశాలు అనే అంశంపై శనివారం ఆయన అతిధ్య ఉపన్యాసం చేశారు. ఇంజనీరింగ్ పట్టభద్రలు భవిష్యత్తును రూపొందించడానికి గేట్ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. గేట్ నుంచి మార్కులను సాధించడం ద్వారా భారతదేశంలోని ఐఐఎసీసీ, ఐఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ఎన్ఐటీల వంటి ప్రముఖ సాంకేతిక విద్యా సంస్థలలో మాస్టర్స్ (సీజీ)ని అభ్యసించడమే గాక, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగం పొందడానికి ఉపకరిస్తుందన్నారు. ఎస్. ఇంనీరింగ్ అకాడమీ సేవలందించే సేవలు, శిక్షణ, స్వల్ప వ్యవధి సర్టిఫికేట్ కోర్సులను త్రినాథ్ వివరించడమే గాక, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

## ఘనంగా రెసో దర్పణ్ వేడుకలు




రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షిక వేడుకలు

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షిక వేడుకలను పటాన్‌చెరులోని రెసోనెన్స్ గురుకుల క్యాంపస్‌లో రెసో దర్పణ్ థీమ్‌తో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ విచ్చేశారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐఐటీ-జేఈఈ, నీట్, జేఈఈ(మెయిన్స్ +అడ్వాన్స్‌డ్), ఇంజనీరింగ్, మెడికల్, కామర్స్, లా ప్రవేశ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఉంది. ఈ వేడుకలకు డీఈవో ఎస్ వెంకటేశ్వర్లు, పటాన్‌చెరు ఎంఈవో పీపీ రాథోడ్, భానూర్ పీఎస్ ఎస్‌హెచ్‌వో రవీందర్‌రెడ్డి, ప్రత్యేక అతిథులుగా అబిజ్ఞ, మిస్ పర్ఫెక్ట్ మూవీ టీమ్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యూకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, తెలంగాణ, ఆంధ్రప్రదేష్, మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ గత రెండెళ్లుగా రెసోనెన్స్ స్కూల్‌ఆఫ్ ఎక్సలెన్స్ అకాడమిక్, హోలిస్టిక్ ఎడ్యుకేషన్‌లో ఒక వెలుగు వెలిగిందన్నారు. సంస్కృతి, క్రీడలు వివిధ పాఠ్యేతర కార్యాకలాపాలకు కూడ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రెసోనెన్స్ హైదరబాద్ డైరెక్టర్ పూర్ణ చందర్‌రావుచే నిర్వహించబడుతున్న ఒక గౌరవప్రదమైన సంస్థ అని, ఇది అత్యుత్తమ స్టడీ మెటీరియల్‌ని అందిస్తుందని తెలిపారు. కోవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికి గత మూడు విద్యాసంవత్సరాల్లో రెసోనెన్స్ హైదరబాద్ వరుసగా జేఈఈ మెయిన్‌లో 75శాతం విజయం సాదించిందని వివరించారు. మరిన్ని వివరాల కోసం 9959154371, 9963980259 కు సంప్రదించాలన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట పట్టణంలో చిన్నారులకు అంగన్‌వాడీ 3వ కేంద్రంలో అంగన్‌వాడి టీచర్ నాగరాణి అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. మాసాయిపేట అద్విక్‌తో పాటు మరో చిన్నారికి అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశా వర్కర్‌లు లలిత, రేణు, జ్యోతి, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

### రాళ్ల బ్లాస్టింగ్‌లో వ్యక్తికి గాయాలు

**కంది, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్దనూర్ గ్రామ శివారులో జీప రాక్ క్రషర్‌కు చెందిన కార్మికులు రాళ్లను బ్లాస్టింగ్ చేస్తున్న క్రమంలో వ్యక్తికి గాయాలు అయిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎర్దనూర్ తండాకు చెందిన భీముడు (45)కు బ్లాస్టింగ్ రాళ్ల వచ్చి చేతికి తగలడంతో తీవ్ర గాయాలయ్యాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. క్షతగాత్రుడు భీముడును చికత్స నిమిత్తం సంగారెడ్డిలోకి ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ముందస్తు సూచనలు లేకుండా క్రషర్ నిర్వాహకులు బ్లాస్టింగ్‌కు పాల్పడుతుండటం మూలంగానే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎస్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడిగా రాములు

**వెల్దుర్తి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:**
రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గాన్ని మండల కేంద్రమైన వెల్దుర్తిలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టీయూ టీఎస్ మండల అధ్యక్షులుగా రాములు, ప్రధాన కార్యదర్శిగా కిరణ్, కోశాధికారిగా చిరంజీవి, ఉపాధ్యక్షులుగా అక్బర్ పాషా, రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సభ్యులుగా అజయ్, పవన్‌లను ఎన్నుకున్నారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శివప్రసాద్, ఎన్నికల అబ్జర్వర్‌గా జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు జబ్బర్, రమేష్‌గౌడ్, చిన్నశంకరంపేట మండల అధ్యక్షులు గోపాల్, జిల్లా కార్యదర్శులు మహేష్, వేణు యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్ఐ నవతగౌడ్‌ను సన్మానించిన యువజన సంఘాల ప్రతినిధులు



ఎస్ఐ నవతగౌడ్‌ను సన్మానిస్తున్న యువజన సంఘాల ప్రతినిధులు

**వెల్దుర్తి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:**
వెల్దుర్తి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నవతగౌడ్‌ను మండల భీమ్ వారియర్స్ యువజన సంఘం నాయకులు శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా.బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని కానుకగా అందజేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న మంచి చెడు విషయాలను యువకులు ఆమెకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవతగౌడ్ మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడవాలన్నారు. ప్రమాదకర వ్యసనాల జోలికి వెళ్లొద్దన్నారు. ఈ కార్యక్రమంలో భీం వారియర్స్ యువజన సంఘం అధ్యక్షులు రవీందర్, సభ్యులు పోతరాజు కుమార్, అశోక్, రమేష్, సుధాకర్, అర్జున్, నవీన్, నరేష్, మల్లేష్, గంగులు, ప్రభు, సంతోష్, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణానికి 151 సంచుల సిమెంట్ విరాళం

**దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు**

**నందిగామ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** నందిగామ మండలం రంగాపూర్‌లో గురుబ్రహ్మ శ్రీ సతీష్ నాయక్ గురుస్వామి ఆశాస్సులతో నూతనంగా నిర్మిస్తున్న సన్నిధాన నిర్మాణానికి కొత్తూరు మండల కేంద్రానికి చెందిన గంగా వైన్స్ పురేందర్ గౌడ్ శనివారం 151 సంచుల సిమెంట్‌ను అందజేస్తున్నట్లు అయ్యప్ప భక్త కమిటీ బృదానికి చెక్కు రూపంలో అందజేశారు. రంగాపూర్ గ్రామానికి చెందిన ఏనుగొండ శ్రీనివాస్‌గౌడ్ రూ.51 వేలు, ఫ్రెండ్స్ రియల్ ఎస్టేట్ 51 సంచుల సిమెంట్ విరాళంగా ఇచ్చారు. తాటిగడ్డ తండాకు చెందిన గురుస్వామి జటావత్ లక్ష్మణ్ నాయక్ రూ.11 వేల విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా విరాళం ఇచ్చిన దాతలకు శ్రీ అయ్యప్ప సన్నిధానం కమిటీ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకోలు శేఖర్ గౌడ్, నవాబుపేట శ్రీనుగౌడ్ మల్లెల గణేష్ జింకల నాగేందర్ డీజే లింగం కల్వకోలు యాదయ్య కావలి కృష్ణ కవలి సాం బయ్య రంగాపూర్ అయ్యప్పగురుస్వాములు జూకారం లక్ష్మణ్ నవా బ్‌పేట రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**ధారూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జయమ్మ (27) అదే గ్రామానికి చెందిన బాలకృష్ణతో ఎన్మిదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసు కుంది. వీరి ఎనిమిదేళ్ల కుమారుడు ఉన్నాడు. అయితే కొంతకాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థాలు రావడంతో తరుచూ గొడవ పడేవా రు. అయితే శుక్రవారం సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య తో గొడవపడ్డాడని కుటుంబ సభ్యులు తెలు పుతున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం జయమ్మ ఇంట్లో మృతి చెంది ఉన్నట్లు కు టుంబసభ్యులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా సిఐ రామకృష్ణ ఎస్ఐ సంతోష్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీ లించారు. అయితే బాలకృష్ణనే జయమ్మను హత్య చేసి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దరా ్యప్తు చేస్తున్నట్లు సీఐ ఎస్సైలు తెలిపారు.

### పరిశుభ్రత ప్రాధాన్యతను శక్తివంతం చేయడమే లక్ష్యం

శామిర్‌పేట ఫిబ్రవరి3, ప్రభాతవార్త : విశ్వజనీయంగా పారిశుధ్యంగా ఉండాలని ప్రభుత్వం వారి లక్ష్యాన్ని వేగవంతం చేయడానికి మరియు పరిశుభ్రత యొక్క ప్రాధాన్యతను శక్తివంతం చేయడానికి ఒక గణనీయమైన చర్యలో భాగంగా జల్‌శక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రభుత్వంతో పాటు అమెజాన్ ఇండియా స్వచ్ఛత స్టోర్‌ను ఆరంభించింది. ప్రభుత్వం వారి పరిశుభ్రమైన ,ఆరోగ్యమైన భారత్ మిషనన్ మద్దతు చేసే లక్ష్యాన్ని కలిగి ఉంది.

## గజ్వేల్ సిఐని కలిసిన స్వామిచారి



సిఐ సైదాను సన్మానిస్తున్న గడియారం స్వామిచారి

**గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణానికి నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదాను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి కలిసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ హనుమంతరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు అహ్మద్, నరేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ప్రతాప్‌రెడ్డి పరామర్శ



మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన పెర్క మల్లవ్వ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు బైక్ పైనుండి పడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శనివారం మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుంటుకు రాజు, మెతుకు సాయిబాబా, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ ఎల వెంకటేశం, వంగరి నాగరాజు, లింగం తదితరులు ఉన్నారు.

## వెయ్యి కోట్ల లిఖిత మహా యజ్ఞంలో పాల్గొనండి

**-రామకోటి రామరాజు**

**గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):**
వెయ్యి కోట్ల లిఖిత మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు పేర్కొన్నారు. శనివారం అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు మాట్లాడుతూ రామ నామాన్ని మించిన మహా మంత్రం మరొకటి లేదన్నారు. చదువు రాని వారు, వృద్ధులు సైతం రామ నామాలను లిఖించి తరిస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఈ యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## సర్పంచ్‌కి ఘనంగా సన్మానం



సర్పంచ్ లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించిన దృశ్యం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
మండల పరిధి రుద్రారం సర్పంచి లక్ష్మణ్‌ను, పాలకవర్గాన్ని చైతన్య యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాల పాటు గ్రామానికి ఎనలేని సేవలు చేశారన్నారు. ఎప్పుడు,ఏ రాత్రి పిలిచినా నేనున్నా అంటూ వచ్చి ఆదుకున్న గొప్ప నాయకుడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి మాజీ సర్పంచి లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటికి సహజ యోగ ప్రచారం

**హవేళిఘనపూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
హవేళీఘనపూర్ మండలంలోని ఇంటింటిక సహజ యోగ ప్రచారం చేయాలని తెలంగాణ మాత నిర్మలాదేవి ట్రస్ట్ కార్యక్రమం చేపట్టారు. జిల్లా నిర్మలా మాతాజీ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టగా ముఖ్య అతిధులుగా ప్రముఖ నిర్మలాదేవి రాష్ట్ర అధ్యక్షులు గౌరి కృష్ణ, మరియు మొగులప్ప వినోద్‌లు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజ యోగ ద్వారా మనిషి యొక్క ఏకాగ్రత శాంతి మరియు ఆనంతం పొందటానికి అతి సులువైన మార్గమని అనేక వ్యాధుల నుండి విముక్తి పోందటానికి మానసీక ఒత్తిడి కారణం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రతతో కాపడవచ్చని తెలిపారు. ఆత్మవిశ్వాసం మరియు సంభాషణ నైపుణ్యం పెరుగుతుందని సామాజీక సంబంధాలతో సామార్థ్యాన్ని మెరుగుపడుతుందని క్రమం తప్పకుండా ధాన్యం చేయడం వల్ల ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతాయని చెడు అలవాటు నుండి విముక్తి పొందవచ్చన్నారు. సానూకూల పద్దతిని అభివృద్ధి చేసుకోవచ్చని నిర్మల మాతాజీ ప్రవచనాలు అందుకు సాక్ష్యం అని తెలిపారు. సుమారుగా నెల రోజుల పాటు జరిగే ఇంటింటికి సహజయోగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విజయవంతంగా పాల్గోని యోగ పద్దతులు తెలుసుకొని నూతన జీవన విధానానికి గట్టి పునాదులు వేసుకొవాలని, గ్రామాలలో ప్రతి మనిషి యోగ పద్దతులను పాటిస్తే జబ్బులు, మానసీక ప్రశాంతత, మానసీక ఒత్తిడి నుండి సులువుగా మార్చు చెందుతామని, గ్రామాలలో మాతాజీ సెంటర్లు ఏర్పాటు చేసి నిరంతంర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తిసుకెళ్లి అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప్పరి పెద్ద సిద్దిరాములు, సాప సంతోష్ కుమార్, ట్రస్టు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**-జిల్లా బంజారా భేరీ అధ్యక్షుడు ధన్‌సింగ్ నాయక్**



కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేస్తున్న బంజారా భేరి నాయకులు

**కొల్చారం, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:**
బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి అయిన ఫిబ్రవరి 15వ తేదీని సెలవు దినంగా ప్రకటించి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు మెదక్ జిల్లా బంజారా భేరి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో బంజారా భవనాల నిర్మాణాలను చేపట్టాలని కోరారు. అన్ని మండల కేంద్రాలలో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బంజారా భేరి అధ్యక్షులు ధన్‌సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు సుదర్శన్, క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి రాజేందర్, సంయుక్త కార్యదర్శి వినోద్, క్రిష్ణ నాయక్, కోశాధికారి శంకర్, సభ్యులు గోప్యా, మంగ్యా నాయక్, గేమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రేజింతల్ చేరుకున్న పాత పంటల జాతర



రేజింతల్‌కు చేరుకున్న పాత పంటల జాతర

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్) ఆధ్వర్యం లో కొనసాగుతున్న 24వ పాత పంటల జాతర శనివారం మండలంలోని రేజింతల్ గ్రామానికి చేరుకుంది, గ్రామానికి చేరుకున్న జాతరను గ్రామ తాజీ మాజీ సర్పంచ్ ఖుద్బోద్దిన్, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డిలు గ్రామ రైతులతో కలిసి ఘ నంగా స్వాగతం పలికారు. ఆటపాటలతో అందంగా అలంకరిం చిన ఎడ్ల బండ్లను ఊరేగిస్తూ గ్రామంలో జాతరను నిర్వహించా రు. పాత పంటల్లో అనేక రకాలైన పోషకాలు ఉంటాయని, పా త పంటల భోజనాలతో ఆరోగ్యం పదిలంగా (బిపి, డయా బెటిక్, కిడ్ని సమస్యలకు దూరంగా) ఉంటుందని జాతర కో-ఆర్డినేటర్ వినయ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ సూప ర్‌వైజర్ కె విజయలక్ష్మి, డిడిఎస్ సిబ్బంది జనరల్ నర్సమ్మ, అల్గోల్ నర్సమ్మ, మంజుల, చిన్న నర్సమ్మ, లక్ష్మమ్మ, పూల మ్మ, చంద్రమ్మ, వినయ్‌కుమార్, కమలమ్మ, మొగులయ్య, నాగమ్మ, చిన్న చంద్రమ్మ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పులిమామిడి రాజుకు ఆహ్వాన పత్రిక



పులిమామిడి రాజుకు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న ఆలయ కమిటి బాధ్యులు

**సదాశివపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తారీఖున పట్టణంలోని శ్రీ చెన్న బసవేశ్వరస్వామి వెండి ఆభరణాల అలం కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే మహోత్స వాలకు హాజరు కావాలని, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమా మిడి రాజును ఆలయ కమిటి బాధ్యులు ఆహ్వానించారు. శని వారం పులిమామిడిరాజును రాజు స్వగృహంలో ఆలయ కమిటి అధ్యక్షులు జీర్లపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి నాగన్న, పులి మామిడి వీరేశం, పాండురంగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజన్న స్వామి ఆహ్వాన పత్రికను అందచేసి ఆహ్వానించారు.

## నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి రాములోరి ప్రసాదం



బర్దీపూర్‌లో అయోధ్య రాములోరి ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న పైడి ఎల్లారెడ్డి

**ఝరాసంగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య శ్రీ రామజన్మ భూమి (రాముల వారి) ప్రసాదాన్ని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాల్లోని ప్రతి ఇంటికి పంపిణీ చేసేందుకు పూనుకోవడం అభినందనీయమని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగా రు), ఉత్తర పీఠాధిపతి మహంత డాక్టర్ సిద్దేశ్వర స్వామిలు అన్నారు. శనివారం అయోధ్య నుంచి తీసుకువచ్చిన ప్రసాదాన్ని ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని అవదూతగిరి మహారాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ట్రస్ట్ ఇంచార్జి టి కృష్ణారెడ్డి, నాయకులు లక్ష్మి, సంతోషరెడ్డి, చంద్రకాంత్, వెంకటేశం, విశ్వనాథ యాదవ్, దుర్గయ్య, సతీష్, శివశక్తి గప్త, శ్రీనివాస్, ఓంకార్, శివకుమార్, రాములు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో భారత్ బంద్ గోడ పత్రిక ఆవిష్కరణ



శివంపేటలో గ్రామీణ భారత్ బంద్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చౌటకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివంపేట బీరు పరిశ్రమలో (సిబిఎల్) నిర్వహించిన సమావేశంలో 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల-గ్రామీణ భారత్ బందును పురస్కరించుకుని గోడ పత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసన్న లు మాట్లాడుతూ ప్రజలపై మోపుతున్న పన్నుల భారాన్ని, అధిక ధరలను నియంత్రించాలని, కనీస వేతనం 26వేల రూపా యలు ఇవ్వాలని, కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతు సమ స్యల పరిష్కారానికి, 4 లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ సిబిఎల్ కార్మిక వర్గం సంతకాల సేకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నియామక ఉత్తర్వులు అందచేయాలి

-తహసీల్దార్‌కు విఆర్‌ఏల వినతి



తహసీల్దార్ భాను కిరణ్‌కు వినతి పత్రం అందచేస్తున్న విఆర్‌ఏలు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** 61 సంవత్సరాలు నిండిన విఆర్‌ఏల వారసులకు నియామక ఉత్తర్వులు అందచేయాలని విఆర్‌ఏలు, విఆర్‌ఏల వారసులు వినతి చేశారు. మండల కేంద్ర మైన న్యాల్‌కల్‌లోని రెవిన్యూ కార్యాలయంలో విఆర్‌ఏలు తహ సీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విఆర్‌ఏ లు పెంటప్ప, శిరోమణి, నాథనేట్, కిరణ్ కుమార్, విజయ్, మల్లప్పలు మాట్లాడుతూ గత సంవత్సరం ప్రభుత్వం జులై 24న జీవోను విడుదల చేసిందని, అయినా నేటి వరకు తమకు నియామక ఉత్తర్వులు అందించలేదని విచారం వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలంగా గ్రామాల్లో విధులు నిర్వహించామని, వయసు మీద పడటం, ఆరోగ్యం క్షీణించడంతో విధులను అంకిత భావం తో నిర్వహించలేకపోతున్నామని వాపోయారు. ప్రభుత్వం విడు దల చేసిన జీఓ ప్రకారం తమ వారసులకు ఉద్యోగ నియామకం పత్రాలు అందించి తమను ఆదుకోవాలని వారు వినతి చేశారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

-మల్టీ పర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలి

-ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయండి



ఎంపీడీవో గణేష్‌రెడ్డి సెమ్మె నోటీసులను అందజేస్తున్న దృశ్యం

**కొల్చారం, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్‌లను బిల్ కలెక్టర్, పంచాయితీ సహాయ కార్యదర్శు లుగా నియమించాలని ఫిబ్రవరి 16వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో మం డల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాల గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ పిలుపునిచ్చారు. శనివారం మండల ఏంద్రమైన వెల్దుర్తిలో ఎంపీడీవో గణేష్‌రెడ్డికి ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మె నోటీసులను గ్రామ పంచాయితీ కార్మికుల మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నాలుగు దశాబ్దాల నుండి గ్రామ పంచాయతీ సోదరులు గ్రామాలలో తక్కువ వేతనాలకు పని చేస్తున్నారన్నారు. మల్టీ పర్పస్‌విధానం అమల్లోకి వచ్చాక కార్మి కులకు తినడానికి కూడా సమయం దొరకడం లేదన్నారు. రోజంతా పనిచేసినా వచ్చే జీతం మాత్రం చాలీచాలక పోవటంతో కుటుంబ పోషణ కష్టమవుతుంద న్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం అమలు చేయాలని, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16వ తేదీన సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, నాగరాజు, అర్జయ్, కరుణాకర్, చంద్రయ్య, ప్రభాకర్, శేఖర్, ప్రభు, దాసు తది తరులు పాల్గొన్నారు.

# శివ్వంపేటలో పర్యటించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**శివ్వంపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం శనివారం వివిధ గ్రామాల్లో నర్సాపనూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి పర్యటించారు. చండి గ్రామంలో వెలసిన చండికా దేవి మాత దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లగుర్ల ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సత్య నారాయణ స్వామి పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా చండి గ్రామానికి చెందిన గంటన్నగారి నవీన్ తల్లి చనిపోవడంతో ఎమ్మెల్యే సుని తా లక్ష్మారెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన మదాస్‌గారి మల్లేష్ విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి నేనున్నానంటూ ధైర్యం కల్పించారు. ఉసిరికపల్లి గ్రామానికి చెందిన సిల్వేరు మణిచరణ్‌కు అత్యవసర చికిత్స కోసం మంజూరైన 1 లక్షా 50 వేల రూపాయల ఎల్‌వోసీ లెటర్‌ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గంగాయపల్లి గ్రామానికి వెళ్లి మాజీ సర్పంచి మల్లాగౌడ్ ఇంట్లో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, సర్పంచులు ఉమ అనిల్‌ప్రసాద్‌రెడ్డి, మం డల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరి వీరేషం, నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి, యాదాగౌడ్, రేణుకుమార్, సంజీవచారి, పి. ముత్యంరెడ్డి, కుంట లక్ష్మణ్, సిల్వేరి ఆంజనేయులు, మామిడి నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.

# రాజీవ్ రహదారికి పక్కనే ఉన్న వైన్స్ వెంటనే తొలిగించాలి : బిఎస్పీ



ఎక్సైజ్ కార్యాలయంలో సీఐకి వినతి పత్రం అందజేస్తున్న బిఎస్‌పి నాయకులు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల చౌరస్తాలో రాజీవ్ రహదారికి పక్కన నాలుగు అడుగుల దూరంలో ఉన్న వైన్స్‌ను వెంటనే తొలిగించాలని బిఎస్‌పి నాయకులు రోమాల బాబు, బాకురి అశోక్, పుల్లూరు ఉమేష్,మల్లేశం, హరికిరణ్, రాజు, కీర్తికుమార్, అనిల్‌కుమార్, మహేష్‌లు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్‌కు వైన్స్‌ను తొలిగించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారులకు దూరంలో ఉండాల్సిన వైన్స్‌ల ఏర్పా టుకు సిద్దిపేటలో మాత్రం సంబంధితశాఖ అధికారులు పట్టుమని నాలుగు అడుగుల దూరం కూడా లేని రాజీవ్ రహదారికి సమీపంలో వైన్స్‌కు అనుమతి నిచ్చి పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. వైన్స్ ఎదుట రాజీవ్ రహదారిపై ప్రాణాలు పోయిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రోడ్డుకు కనీసం 240 మీటర్ల దూరంలో ఉండాల్సిన వైన్స్‌కు ఎందు కు అనుమతినిచ్చారని ప్రశ్నించారు. 15 రోజుల్లో వైన్స్‌ను తొలిగించకుంటే అం దోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# అబద్దపు మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

-పథకాలను అమలు చేయడంలో విఫలం

-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల కలను సాకారం చేసిన ఘనత మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్‌దే అని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పా టుచేసి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖ ర్‌రావును ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైందికాదన్నారు. రేవం త్‌రెడ్డి కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడుతుంటే సిఎం హోదా మరిచినట్లు ఉందని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్‌ను విమర్శిం చడం సిగ్గుచేటన్నారు. రైతు రాజ్యం చేయడానికి, రైతులకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి పెట్టుబడి సహాయం కింద రైతుబంధు, రైతుబీమా, 24 గంట ల ఉచిత విద్యుత్ ఇస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంటు రావడంలేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రవే శపెట్టిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500, రూ.500 గ్యాస్ వెంటనే అందించాలన్నా రు. గజ్వేల్ నియోజకవర్గంలోని మల్లన్నసాగర్, కొం డపోచమ్మసాగర్ ప్రాజెక్టుల నిర్మాణంతో కూడవెల్లి, హల్దీవాగు లాంటి నదులను మండుటెండల్లో సైతం గోదావరి జలాలతో పారించి జీవనదులుగా మార్చిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం అబద్దపు మాటలతో, గారడీ మాటలతో ప్రజల ను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ లేకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ రుణమాఫీ చేయలేదని, కళ్యాణలక్ష్మి ఇవ్వలేదని, రైతులకు బోనస్ ప్రకటించలేదని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్ల కుటుంబాల పొట్టకొట్టిందని, వెంటనే ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ బ లం ఢిల్లీలో వినిపించాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ అ భ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# 'సిండికేట్'కోసం మద్యం దుకాణాయజమానుల తహ తహ..!

-మద్యం దుకాణాలదారులకు అడ్డుకట్టవేస్తున్న మరో మద్యం వ్యాపారి



మద్యం దుకాణం దృశ్యం (సేకరణ)

**హుస్నాబాద్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** హుస్నాబాద్ మండలంలో ఇటీవల డ్రాలో మద్యం దుకాణాలను పొందిన మద్యం వ్యాపారులు తమ వ్యాపారాన్ని విస్తృతం చేసుకుంటూ నాలుగురాళ్ళు సంపాదించి మూటగట్టుకోవాలనే తలంపుతో సిండికేట్‌గా ఇక్కడి వ్యాపారులను ఒకతాటిపైకి తేవాలని తహతహలాడుతుంటే హుస్నాబాద్ పట్టణంలోనే డ్రాలో లభించిన దుకాణ యజమాని ఈ సిండికేట్ వ్యవహారానికి మొకాలడుద్దతున్నట్లు సమాచారం. సిండికేట్‌గా కుమ్మక్కు కాకపోవడం వల్లనే కేవలం మద్యం సీసాలను యంఆర్‌పి ధరలకు అమ్ముక్కుంటూ కొంత మేర లాభాలను గడించకుండా నష్టపోతున్నామని వ్యాపారులు లబోదిబోమంటున్నారు.ఇటీవల పొందిన ఈడ్రాలో హుస్నాబాద్ ప్రాంతానికి ఏడు దుకాణాలు మంజూరయ్యాయి.వీరు సిండికేట్‌గా మారితేనే హుస్నాబాద్,అక్కన్నపేట మండలాల్లోని ఆయా గ్రామాల్లో నెలకొల్పిన బెల్ట్‌దు కాణాలకు మద్యం సరఫరా చేసేందుకు వారి నుండి డిపాజిట్లను సేకరించుకుని వారికి మద్యం సరఫరా చేయలాల్సి ఉంటుంది.వీరికి ఎక్సైజ్‌శాఖ నుండి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కూడా మద్యం దుకాణాదారులు చూసుకుటారు. ఇదిలా ఉండగా గత రెండు రోజుల క్రితం మద్యం వ్యాపారులు సిండికేట్ అయ్యేందుకు సిట్టింగ్ అయినట్లు కూడా సమాచారం ఉంది.ఇది ఈ వారం రోజుల్లోనే కొలిక్కి రానున్నట్లు సమాచారం.సిండికేట్ ఈ వారంలో జరగనున్నట్లు ధీమాగా అనుకుం టూనే ఇక ఒక్కటిగా అవుతామని తమలో తామే గుసగుసలాడుకుంటున్నారు.

## టిపిటిఎఫ్ మహాసభలను విజయవంతం చేద్దాం

**గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):** ఈనెల 11, 12న ఖమ్మం పట్టణంలో నిర్వహించే టిపిటిఎఫ్ మహాసభలను విజయవం తం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకుడు రామచంద్రం పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొడకండ్ల ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3 పెండింగ్ డిఏలను అమలు చేయాలని, పిఆర్‌సి అమలు చేయాలని, ఆగిపోయిన బదిలీలు, పదోన్న తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత పెన్షన్ విధానం అమలుచేయాలని టిపిటి ఎఫ్ రాష్ట్ర నాయకుడు రాజులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు పాపిగారి పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తాళ్ళ నాగరాజు, మోహన్‌రావు, వేణు, శ్రీనివాస్‌గౌడ్, మీనయ్య, పెంటయ్య, అర్జున్, వనజ, శ్రీలక్ష్మి, దుర్గాశ్రీ పాల్గొన్నారు.



టిపిటిఎఫ్ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు

-తండ్రి జ్ఞాపకార్థం సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన చారి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**అక్కన్నపేట,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.జాతరకు వచ్చేన భక్తుల కు రోడ్డు సౌకర్యం లేక పోవడంతో అదే గ్రామానికి చెందిన కందారపు మహాదేవ్ కుమారుడు సదానంద చారి తన తండ్రి జ్ఞాపకార్థం శనివారం రోజున సమ్మక్క,సారక్క గద్దెల వరకు సిసి రోడ్డు నిర్మాణానికి పూజలు చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ పండగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.ఇక్కడికి వచ్చే భక్తులకు కమిటీ వారు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు.జాతరకు వచ్చే భక్తు లు రోడ్డు లేక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో తన తండ్రి జ్ఞాప కార్థం ఈరోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ జాతరకు భక్తులు అధిక సం ఖ్యలో వచ్చి వచ్చి అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకోవాలన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న రవిశేఖర్‌రెడ్డి

**పాపన్నపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని మాతను శనివారం కంజ్యూమ ర్ రైట్స్ ఫోరం జాతీయ కార్యదర్శి (ఎంఆర్‌జీ) డాక్టర్ పివి రవి శేకర్‌రెడ్డి దర్శిం చుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా రవిశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రవి శేఖర్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఎంపి నిధులతో లాల్‌సింగ్ తండాలో హైమాస్ లైట్లు



ఎంపి నిధులతో లాల్‌సింగ్ తండాలో హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న నాయకులు

**పుల్కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎంప బిబి పాటిల్ నిధులతో మండలంలోని లాల్‌సింగ్ తండాలోని భవాని సేవాలాల్ మందిరం వద్ద ఏర్పాటు చేసి హౌమాస్ లైటును బిఆర్‌ఎస్ నాయకులు గిరిజనులతో కలిసి శనివారం ప్రారంభించారు ఈసందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ గత 9 సంవత్సరాల బిఆర్‌ఎస్ పాలనలో గ్రామా లు అభివృద్ధి బాటపట్టాయని గుర్తు చేశారు. తండాకు హైమాస్ లైటు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన ఎంపి బిబి పాటిల్‌కు తండ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈశ్వర, నాయకులు పవన్, రవి, దినేష్ నాయక్, తండా పెద్దలు ఓంసింగ్ నాయక్, ధన్‌సింగ్ నాయ క్, కుభ్యకిర్య కిషన్, దుర్గేష్, మోహన్, గోవింద్‌రావు, మేగరాజ్ పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**జహీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఈ నెల 4న పట్టణంలోని శాంతినగర్‌లోని నెంబర్ 5 ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల్‌రెడ్డి ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వరనయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ బాధ్యులు తెలిపారు. శిబిరానికి చేరుకున్న ప్రజలను కిమ్స్, గ్లోబల్ ఐ ఆసుపత్రిల హైద్రాబాద్ వారు పరీక్షలు నిర్వహిస్తా రన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉచిత మేగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి ప్రజలకు సూచించారు.

## నేడు పద్మశాలి భవన్‌లో వనభోజనాలు

**జహీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఈ నెల 4న పట్టణంలోని పద్మశాలి భవన్ ఆవరణలో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ తెలిపారు. మధ్యా హ్నం 2.30 గంటలకు నిర్వహించే వన భోజనల కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, కాంగ్రెస్ ఇంచార్జి. మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మె ల్సీ ఆర్ సత్యనారాయణ, న్యాయవాది నామాల అశోక్‌లు హాజరవుతున్నార న్నారు. వన భోజన కార్యక్రమానికి పద్మశాలి బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గడ్డం జనార్ధన్ వినతి చేశారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వాల కృషి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్. ప్రకృతి పర్యావరణ సంస్థ సీఈవో మూగ జయశ్రీలు అన్నారు. కొమురవెల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ(ఎస్ఎఫ్ఏసీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో కొండ పాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. మత్స్యకారులు ఆర్థికా భివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలన్నారు. సంఘాల బలోపేతంతో దళారీ వ్యవస్థను నియంత్రించడం జరుగుతుందన్నారు. ప్రకృతి పర్యావరణ సంస్థ అధ్యక్షులు మాధవరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమం లో గీస భిక్షపతి, ఉల్లంపల్లి కర్ణాకర్,నారదాసు ఈశ్వర్,తిరుపతి, గొల్లపల్లి బాల య్య, సార్ల లతకిష్టయ్య,గొల్లపల్లి కిష్టయ్య, మేడికుంట శ్రీనివాస్, గొల్లపల్లి అంజ నేయులు, గీస చిన్న బిక్షపతి, వివిధ గ్రామాల మత్స్యకార సంఘం డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## గావ్‌ఛలో..బస్తీ ఛలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు



మాట్లాడుతున్న బత్తుల శంకర్‌బాబు

**హుస్నాబాద్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 5నుండి 9వరకు రాష్ట్ర వ్యాప్తం గా నిర్వహించనున్న గావ్‌ఛలో..బస్తీ ఛలో కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు పిలుపునిచ్చారు.శనివారం హుస్నాబాద్‌లోని వైశ్య భవన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ ఇంచార్జీల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతీ వార్డులో కోఆర్డినేటర్లను నియ మించారు.ఈ సందర్బగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కరీంనగర్ పార్లమెటర్ అభ్యర్థిగా బిజెపి అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కోశాధికారి ,కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్,నాయకులు సమ్మయ్య,స్వరూప,ఆకోజు అరుణ్,రాజేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**కొల్చారం, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు మహమ్మద్, హరీష్‌లు ఇద్దరు ఒకే బైక్‌పై వెళ్తున్న క్రమంలో బైక్ అదుపుతప్ప డంతో జరిగిన ప్రమాదంలో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి శనివారం కొల్చారంలోని ఇరువురు మృతుల స్వగృహాలకు వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని భరోసా కల్పించారు. బాధిత కుటుం బాలకు ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహమ్మద్, ఆరిఫ్‌లకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ చెక్కులు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, బీఆర్ఎస్ నాయకులు నింగోళ్ల చెన్నయ్య, ముత్యం ప్రవీణ్ కుమార్, సూరెగారి నరేందర్‌రెడ్డి, వడ్ల ప్రభాకర్, నాగురి మనోహర్, యోయినోద్దీన్, మత్యంగారి సంతోష్ కుమార్, బాగారెడ్డి, కరెంటు రాజాగౌడ్, సోమ నర్సింలు, పాండ్ర వెంకటేశం, దుర్గాప్రసాద్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.